# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

**బుధవారము, డిసెంబర్ 9, 2009**

**13 వ శా. స. III సమావేశము, వాల్యూం -- VI నంబరు -- 3**

**శక సంవత్సరము – 1931, అగ్రహాయణ – 18**

**WEDNESDAY, THE 9th DECEMBER, 2009**

13 L.A. III SESSION, VOL—VI, No. - 3

**18** - Agrahayan, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**

**(3వ సమావేశము : 3వరోజు)**

**బుధవారము, డిసెంబరు 9, 2009**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

**3.** సభా కార్యక్రమము

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టటం గురించి

**4.** సభా కార్యక్రమము

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)

**5.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు (కొనసాగింపు) **(అనుబంధము)**

**6.** సభా సమక్షంలో ఉంచిన పత్రములు

**7.** సభా కార్యక్రమము

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)


**&&&&&&&&&**

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

### సభా కార్యక్రమము
### వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: - Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri B.Satyananda Rao Garu and others regarding inclusion of Dengue and other Diseases in Arogyasree is disallowed.

Adjournment Motion given notice of by Sri E.Rajender Garu and others regarding the need to adopt a Resolution for Formation of separate state of Telangana is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding the Fast unto death of Sri K. Chandrasekhar Rao and the agitation of Telangana people is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to initiate political process and constitutional measures for establishing the separate Telangana State to fulfill the desire of majority Telangana people is disallowed.

Now, let us go to Question Hour. There are important questions. Now, Question No. 801.

(తెరాస సభ్యులు స్పీకర్ సార్ అన సాగారు)

శ్రీ టి.హరీశ్‌రావు (సిద్ధిపేట)ః అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఒకసారి అయినా అనుమతించండి సార్.

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః ప్రభుత్వం బుల్‌డోజ్ చేస్తున్నది. తెలంగాణ ప్రజల బాధలను చర్చించేందుకు శాసనసభ వేదిక కావాలి.

(అంతరాయం)

కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానం ప్రకారం..............

(తెలంగాణ అంటే టెర్రరిస్టులు అంటారా? కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేయాలి అని రాసి ఉన్న ప్లకార్డులను తెరాస సభ్యులు ప్రదర్శించసాగారు)

(తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలి అని రాసి ప్లకార్డులను బీజేపీ సభ్యులు ప్రదర్శించసాగారు)

(తెరాస సభ్యులు, బీజేపీ సభ్యులు లేచి సభకు అంతరాయం కలిగించసాగారు)

మీ విశేషాధికారాలను ఉపయోగించండి. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వేలాది మంది పోలీసులను మోహరించారు.

శ్రీ టి.హరీశ్‌రావు : తెలంగాణ ఉద్యమాన్ని ఇనుప బూట్లతో అణచివేస్తున్నారు. ప్రతి పట్టణంలో రెండు వేల మంది పోలీసులను మోహరించారు. వారికి ఇక్కడి ప్రజల సెంటిమెంటు తెలియదు, ఇక్కడి ప్రజల విలువలు తెలియవు, ఇక్కడి ప్రజల మనోభావాలు తెలియవు, భాష కూడా తెలియదు. ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు?

శ్రీ ఈటెల రాజేందర్ : పోలీసుల పహారాలో తెలంగాణ ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు.

శ్రీ టి.హరీశ్‌రావు : విద్యార్థులు ఏమైనా సాయుధులా సార్?

తెలంగాణ ప్రజలు ప్రాణ త్యాగాలు చేస్తున్నారు తప్ప, ప్రాణాలు తీయడంలేదు. తెలంగాణ ప్రజలు ఎవరి ప్రాణాలు తీయడంలేదు.

శ్రీ ఈటెల రాజేందర్ : తెలంగాణలో ఇప్పటికి నలభై మంది ఆత్మార్పణం చేసుకున్నారు సార్.

శ్రీ టి.హరీశ్‌రావు : రోశయ్యగారు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సభలో ఒక తీర్మానాన్ని పెట్టమనండి సార్.

(అంతరాయం)

MR.SPEAKER : Please cooperate. మనం సభను నడుపుకోవాలి.

(అంతరాయం)

శ్రీ జి.మల్లేష్ (బెల్లంపల్లి): కేసీఆర్ ప్రాణాలు కాపాడండి. తెలంగాణలో యుద్ధ వాతావరణాన్ని తొలగించండి.

MR.SPEAKER : Please cooperate. మనం సభను నడుపుకోవాలి. Please cooperate.

(అంతరాయం)

శ్రీ ఈటెల రాజేందర్ : ఏక వాక్య తీర్మానం చాలు సార్.

మిస్టర్ స్పీకర్ : మనం సభను నడుపుకోవాలి. Please cooperate.

(అంతరాయం)

(జై తెలంగాణ అని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

ఇప్పటికే ఒక రోజు వృథా అయింది. I request you to resume your seats. Let us go on to the subject.

(జై తెలంగాణ అని తెరాస సభ్యులు నినాదాలు చేయసాగారు)

Please cooperate. Please take your seats. After the Leader finishes, I will come to you. When the Leader is reacting, it is not correct.

డా.కె.రోశయ్య (ముఖ్యమంత్రి): అధ్యక్షా, దయచేసి మిత్రులందరూ కూడా ప్రాణాలు పోతున్నాయని, అటువంటి వాటినన్నింటిని కాపాడాలనే మాట అన్నారు. ఆ మాట వారి నుంచి రావడం చాలా సంతోషం. నేను హృదయపూర్వకంగా విన్నవించేది కూడా అదే. ప్రభుత్వం కోరుకుంటున్నది కూడా అదే. ఏమైనా సమస్యలు ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. సభ వెలుపల అనేకమంది అమాయకులను చేరిస్తే మామూలుగా ఎటునుంచి ఎటు ఆవేశకావేశాలు పెరిగిపోయి జన నష్టం, ఆస్తి నష్టం, విధ్వంసకాండ జరుగుతుంది. నేను మనవిచేసేది ఏమిటంటే మీరు కూడా శాంతినే కోరుకుంటున్నారు. ఇప్పటికే చంద్రశేఖరరావుగారు దీక్ష చేబూని పదకొండవ రోజు అనుకుంటాను. కనుక రాష్ట్ర ప్రభుత్వం దీనిమీద దృష్టి సారిస్తుంది. కేంద్రం దృష్టిలో కూడా ఈ విషయం ఉంది. వారికి కూడా ఆలోచించుకోవడానికి కొంత సమయం ఇవ్వాలి. అలా కాకుండా మీరు అనుకున్నంత తేలికగా నేను ఏక వాక్యంతో తీర్మానం పెడితే ఆ తీర్మానం పెట్టిన తరువాత నెగ్గాలా, అక్కరలేదా?

శ్రీ టి.హరీశ్‌రావు : నెగ్గుతుంది.

శ్రీ జి.మల్లేష్: మీరు పెట్టండి సార్, ఏదయితే అదవుతుంది.

డా.కె.రోశయ్య : హరీష్‌రావుగారూ, మల్లేష్‌గారు మంచి సలహా చెబుతున్నారు. మీరు పెట్టండి ఏదైతే అదవుతుందని అంటున్నారు. వారిది ఏమీ కాదు. ఎవరికి ఏమీ కాదు. ప్రభుత్వం బాధ్యత తీసుకొని వ్యవహరించాలి. మీరు ఇప్పుడు ఒక మాట మొదలుపెట్టారు. దీని తీవ్రతను చూసి ఇంకొన్ని డిమాండ్స్ వస్తున్నాయి.

(అంతరాయం)

ఇవన్నీ ఆలోచించి.......

(శ్రీ టి.హరీశ్‌రావునుంచి అంతరాయం)

MR. SPEAKER : Mr. Harish Rao garu, Please sit down. Please take your seat.

.

ఉ.9.10

After the Leader finishes his speech, if required I will give to you. See, when the Leader is reacting, it is not correct. See, the Leader has voluntarily reacted to your agitation. మీ ఆవేదనను ఆయన చెప్పేటప్పుడు మధ్యలో చెప్తే ఎట్లా?

డా. కె. రోశయ్య : బయట ఎట్లా వుందనే సంగతి దేవుడెరుగు. ఇక్కడ సభలో నేను పరిస్థితుల గురించి వివరిస్తున్నాను. వారు మధ్యలో లేచి అంత ఆవేశంగా చూపిస్తూ వుంటే...

శ్రీ టి. హరీశ్‌రావు : బాధ సార్..

డా. కె. రోశయ్య : నిన్న చూశాం. బాధ అని చెప్పబాకండి. బాధను కూడా వ్యక్తం చేసేదానికి ఒక పద్ధతి వుంటుంది. నిన్న కూడా శాసన సభలో చూశాం. నేనేమంటున్నానంటే ఇది చర్చలు చేసుకుని, కొన్ని నిర్ణయాలు చేసుకునేటువంటి చట్టసభ. దయచేసి అందరికీ కూడా.. మనము ఆవేశాలకు వెళ్లి మీరొకటంటే నేనొకటని, నేనంటే ఇంకొకరని అలాంటి వాతావరణాన్ని కల్పించవద్దని మాత్రం వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. సార్, ఇది మామూలుగా ఒక సున్నితమైనటువంటి సమస్య. దీనికి పరిష్కారం, ఇక్కడెవరైనా ఒక సూచన చేస్తే నా అంతట నేనుగా లేచి ఒక తీర్మానం చేసేది కాదు. లేదూ.. ఇది వరలో ఎన్నో తీర్మానాలు చేశాం.. 33 1/3 శాతం రిజర్వేషన్ మహిళలకు ఇవ్వమని గాని, లేకపోతే ఎమ్మార్పీఎస్... ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ గాని, లేదూ మైనారిటీలకు సంబంధించి 4 శాతం రిజర్వేషన్ గాని, క్రిష్టియన్ మైనారిటీలకు ఎస్సీ హోదా విషయంలో గాని ఇలాంటివన్నీ కూడా రిక్వెస్టులు పంపించాం. అలాగే చెయ్యండి. ఓకే సరిపోతుంది అని అనుకోవడానికి అంత తేలిగ్గా వుండదది. కనుక ఆలోచన జరుగుతుంది. మనకు టైం చాలదు అనుకునే వాతావరణంలో డెయిలీ మీ కోర్కెల్ని రిజిస్టర్ చేసారు. Yesterday, the House was adjourned. కనీసం ఈ రోజైనా మిగిలిన అనేకమైన ప్రజా సమస్యలున్నాయి. మన ప్రతిపక్ష నాయకులు గాని, మిగిలిన పార్టీల నేతలు గాని అందరూ కూడా సూచించేది ఎన్నో సమస్యల్ని చర్చిద్దామని. వాటన్నింటిని చర్చించుకునే అవకాశం కల్పించండి. ఈ సమస్యకు సంబంధించినంత వరకు గవర్నమెంట్ ఏదో నిద్రాణమై వుందని అనుకోబాకండి. We are alert. మా రెస్పాన్సిబిలిటీ మాకు తెలుసు. నేను దీంట్లో ప్రజలకు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి, ఉద్రేకాలకు పోవద్దూ.. ఏ ప్రాంతాలవారైనప్పటికీ.. ఒకరిని చూచి మరొకరు గాని, వేరొకరు గాని.... ఏవిటో రకరకాల కేకలు, రకరకాల ఉద్రేకాలు రావడం ఇది వాంఛనీయం కాదు. అల్టిమేట్‌గా నాలాంటి వాడు ఉద్యమం చేస్తూ వుంటే, దాంట్లో నన్ను జైల్లో పెట్టడమో, లేకపోతే ఆ ప్రయత్నంలో ఏదన్నా కొంత ఒత్తిడికి గురికావడమో జరుగుతుంది.

ప్రజలు అమాయకులైనటువంటి వారు ఇలాంటి సందర్భాల్లో విపరీతంగా నష్టపోతారు. ప్రజల ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు అందరికీ నష్టం కలుగుతుంది. నాకు తెలుసు.. దీనికి పరిష్కారం కావాలని కోరుతున్న మీరందరూ కూడా నష్టాన్ని కావాలని కోరుకోరు. కానీ, చెయ్యిదాటిపోయిన తరువాత నివారించడం కష్టం. కనుక, నా అప్పీలేమంటే, very straight.. leave it.. మనం మన బిజినెస్‌ని చర్చించుకుంటున్నాము. కావాలంటే, మరొక సందర్భంలో ఎప్పుడైనా మీరు through a proper discussion లేవనెత్తవచ్చు. దీని మీద డిస్కషన్ కూడా పెట్టుకోవచ్చు. అంతేగాని, ఇప్పుడు బిజినెస్‌ని స్టాల్ చేసి, ఇదే డిస్కస్ చేయాలని పట్టుపట్టవద్దని, మిత్రులకి మనవి చేస్తున్నాను. బలపరుస్తున్నటువంటి మిత్రులు సీపీఐ, బిజెపి వారిద్దరూ కూడా కలిసిమెలిసి వున్నారు.. చాలా సంతోషంగా వుంది. ఇలాగే కలిసి వుండండి. కానీ, ....

శ్రీ జి. మల్లేష్ః మీతో కూడా కలిసి వుంటాం సార్.. (మైకు లేకుండా)

డా. కె. రోశయ్య ః మాతో కలిసివున్నప్పుడు... మల్లేష్ గారూ.. మాతో కలిసివున్నప్పుడు మిమ్మల్ని ఇట్లా కలిసి వుండమన్లా..

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః సార్, మీరు కూడా కలిసారు. మీరు కూడా కండువాలు మార్చుకున్నారు. (మైకు లేకుండా)

MR. SPEAKER : Yes, Kishan Reddy garu.. Let's go on to the subject..

డా. కె. రోశయ్య ః కిషన్‌రెడ్డి గారూ.. మీకున్నది చిన్న కండువా.. ఆ కండువా ఎవరి భుజాన్నైనా వేస్తారు, మళ్లా తీసి మీరు వేసుకుంటుంటారు. ఎన్ని సార్లు వేసుకున్నారిప్పటికి? ఎంతమందితో స్నేహం చేసారు. ఈ కండువాలు మార్చుకోవడం సంగతి వేరు. నేనేమంటున్నానంటే, ఈ సమస్యను అర్థం చేసుకుని మనం సంయమనంతో వ్యవహరిద్దాం. దానికి, కిషన్‌రెడ్డి గారు గాని, మల్లేష్ గారు గాని సహకరించాలనే కోరుతున్నాను.

MR. SPEAKER : Let's go on to business please. మళ్లా డీవియేట్ అయిపోతాం.

శ్రీ టి. హరీశ్‌రావు ః మాట్లాడటానికి అవకాశమివ్వరా సార్. (మైకు లేకుండా)

మిస్టర్ స్పీకర్ ః రాజేందర్ గారూ...

శ్రీ ఈటెల రాజేందర్ ః సార్, హరీశ్ రావు గారికి మైకివ్వండి. (మైకు లేకుండా)

(ఈ దశలో తె.రా.స. సభ్యులు శ్రీ టి. హరీశ్‌రావు, బి.జె.పి. సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి , మరియు సిపిఐ పార్టీ సభ్యులు శ్రీ జి. మల్లేష్ తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని పట్టుబట్టడంతో అంతరాయం)

MR. SPEAKER : Harish Rao Garu.. No, I don't want any provocative speeches. హరీశ్‌రావు గారూ మాట్లాడండి. Please.. I don't want any provocative speech. Please give your suggestion. Please.. One minute...

శ్రీ టి. హరీశ్‌రావు : గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడితే ఏదైనా ఒక సొల్యూషన్ తీసుకువస్తారేమోనని ఆశించాం. కానీ, వారు మాట్లాడింది ఏవిధంగా వుందంటే – రోమ్ నగరం తగలబడుతూ వుంటే, రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించుకున్న విధంగా రోశయ్య గారు మాట్లాడారు. ఒక దిక్కు మా నాయకుడు కేసీఆర్ గారు చావుబ్రతుకుల్లో కొట్టుమిట్టాడుతూ వుంటే, మనం ఈ సభలో చర్చించుకుందాం, మాట్లాడుకుందాం అని చెప్పి రోశయ్య గారు మాట్లాడటం సబబా సార్?..

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

ఒకవైపు తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా ప్రాంత ప్రజానీకం పెట్రోలు పోసుకుని జై తెలంగాణా అంటూ నినదిస్తూ వున్నారు, జై తెలంగాణా అంటూ బావిలో దూకుతున్నారు, జై తెలంగాణా అని కరెంటు వైర్లు పట్టుకుంటున్నారు.

MR. SPEAKER : We will go on to question hour..

శ్రీ టి. హరీశ్‌రావు :ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితుల మధ్య తెలంగాణా ప్రజానీకం వుంది. ఒక వైపు మా నాయకుడు కేసీఆర్ గారి ఆమరణ నిరాహారదీక్ష 11 వ రోజుకు చేరుకుని చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ వుంటే మీకు స్పందన లేదు. ఇప్పుడూ.. శాసనసభకు మనం వచ్చింది ప్రజల సమస్యలు పరిష్కారం చేయడానికి, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పనిచేయడానికి. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో యావత్ ప్రజానీకం, ఉద్యోగస్తులు, విద్యార్థులు.. (మైకు కట్ చేయబడింది.)

MR. SPEAKER: Right.. Harish Rao garu.. Q.No. 801, Minister for Endowments...

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ గౌ. సభ్యులు శ్రీ టి. హరీశ్‌రావు గారు తనకు మైకు ఇవ్వాలని పట్టుపడుతూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

Q.No. 801, Minister for Endowments...

(ఈ దశలో జై తెలంగాణా, జై తెలంగాణా అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ గౌ. సభ్యులందరూ తమ స్థానాల వద్ద నిలబడి పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు

## సమ్మక్క, సారక్క జాతర యాత్రికులకు సౌకర్యాలు

ప్రశ్న నెం. 11(801)

సర్వశ్రీ/శ్రీమతి డి. అనసూయ(ములుగు), ఎస్. వేణుగోపాలాచారి(ముథోల్), ఎర్రబెల్లి దయాకరరావు(పాలకుర్తి), ఆర్. ప్రకాశ్‌రెడ్డి (నర్సంపేట్)

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా...

అ) సమ్మక్క, సారక్క జాతర కోసం ఆంధ్రప్రదేశ్ నుండి, ఇతర చుట్టుప్రక్కల రాష్ట్రాల నుండి కూడా యాత్రికులు వస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) దీనిని జాతీయ వేడుకగా ప్రకటించే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఇ) గత రెండు సందర్భాలలో, పెద్ద మొత్తంలో ప్రజా ధనాన్ని ఖర్చుపెట్టినప్పటికీ, అవినీతి పద్ధతుల వల్ల ప్రభుత్వ శాఖలు సరైన ఏర్పాట్లు, ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారా;

ఈ) గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించడానికి తీసుకున్న చర్యలేమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకటరెడ్డి):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) అవునండీ. యాత్రికులకు, భక్తులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించడానికి రోడ్ల మరమ్మతులు, విద్యుదీకరణ, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, "క్యూ" లైన్ల ఏర్పాట్లు, అమ్మవారి గద్దెలకు మరమ్మతులు, త్రాగునీటిని సమకూర్చడం, రవాణా, శాంతిభద్రతలు వంటి అన్ని అవసరమైన చర్యలన్నింటిని చేపట్టడమవుతున్నది. సంబంధిత శాఖల అధికారులతోపాటు వరంగల్ జిల్లా కలెక్టరు, వేడుకల కమిటీ ఛైర్మను పర్యవేక్షణ క్రింద పై పనులను చేపట్టడానికి రూ. 2242.38 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

(ఈ సందర్భంలో " జై తెలంగాణ, జై తెలంగాణా" అంటు నినాదాలు చేస్తూ, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై తీర్మానం చేయాలని రాసి వున్న పేపర్ ప్లకార్డులను ప్రదర్శిస్తూ తెలంగాణా రాష్ట్ర సమితి గౌ. సభ్యులందరూ తమ తమ స్థానాల వద్ద నుండి స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

MR. SPEAKER : Please take your seats. You cannot do this everyday. Now, the House is adjourned for 15 minutes.

(The House adjourned at 9.18 a.m.)

ఉ.9.50

(The House reassembled at 9.55 A.M of the Clock of the House and the Hon'ble Speaker took the Chair.)

## సభా కార్యక్రమము

## తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టటం గురించి

(సభ తిరిగి ప్రారంభమైన వెంటనే టీఆర్‌యస్, సీపీఐ గౌరవ సభ్యులతోబాటు శ్రీ ఇ.లక్ష్మీనారాయణగారు(నిజామాబాద్ అర్బన్) వెల్‌లోకి వచ్చి నిలబడి "జై తెలంగాణ, జై జై తెలంగాణ " " ప్రవేశ పెట్టాలి, ప్రవేశ పెట్టాలి, అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలి " అంటూ నినాదాలు చేయసాగారు.

MR.SPEAKER: Please resume your seats. Please resume your seats.

(అంతరాయం కొనసాగింది)

హౌసు సమయాన్ని మనం సక్రమంగా వాడుకోవాలి. Please resume your seats. Please resume your seats.

(ఈ సందర్భంలో కూడా టీఆర్‌యస్, సీపీఐ గౌరవ సభ్యులతోబాటు శ్రీ ఇ.లక్ష్మీనారాయణగారు " ప్రవేశ పెట్టాలి, ప్రవేశ పెట్టాలి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలి " అంటూ నినాదాలు చేయసాగారు.)

మాట్లాడటానికి అవకాశం కావాలంటే మీ పార్టీకి చెందిన గౌరవ సభ్యులను కూర్చోమనండి, తరువాత కన్సిడర్ చేస్తాను.

(అంతరాయం కొనసాగింది)

వెల్‌లో ఉండి అవకాశం కావాలంటే ఇచ్చేదుండదు. హౌస్‌ను ఈ విధంగానే నడుపు కోవాలంటే మీ ఇష్టం. అందరి సభ్యుల యొక్క సమయం ఇది. ఈ హౌస్‌ను నడుపుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉన్నది. Please resume your seats. Please resume your seats.

(అంతరాయం కొనసాగింది)

మనకున్న సమయం చాలా తక్కువ, ఆ సమయాన్ని మనం ఈ విధంగా వృధా చేసుకుంటే, ప్రజా సమస్యలు చర్చకు రావు. I request all the floor leaders to come into my Chambers.

The House is adjourned for half an hour.

(The House adjourned at 9.58 AM)

ఉ.11.20

**(The House re-assembled at 11.20 A.M with Hon'ble Speaker in the Chair)**

## సభా కార్యక్రమము

## తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)

(విరామం తర్వాత సభ తిరిగి ప్రారంభం కాగానే టిఆర్‌యస్ సభ్యులు పోడియం వద్దనే ఉండి "జై తెలంగాణా, జై, జై తెలంగాణా " అంటూ నినాదాలు చేయసాగారు )

MR.SPEAKER:- Please take your seats. Leader of the House Smt..Geetha Reddy Garu మాట్లాడతారు. Kindly resume your seats.

డా. జె. గీతారెడ్డిః - అధ్యక్షా, మా సోదరులు ముఖ్యంగా టిఆర్‌యస్ సభ్యులను కోరేదేమిటంటే మొట్ట మొదటి BAC మీటింగులో మనందరం కలిసి చర్చించిన తర్వాత ప్రియారిటీ బేస్డ్‌గా కొన్ని అంశాలను తీసుకోవడం జరిగింది. దానికే మేం కట్టుబడి ఉన్నాం. ముఖ్యమంత్రి గారు కూడా BAC మీటింగులో ఉన్నారు, వారు కూడా తెలంగాణా అంశంపైన చర్చకు ఒప్పుకోవడం జరిగింది. అందువల్ల తెలంగాణా అంశంపైన చర్చ తప్పకుండా జరుగుతుంది, ఆ నిర్ణయానికి మేం కట్టుబడి ఉన్నాం. కాని నేను వారిని కోరేదేమంటే రేపు కాకుండా తర్వాత ఇంకొక రోజున తెలంగాణా అంశంపైన చర్చకు తప్పనిసరిగా ముందే అనుకున్నట్లుగా తీసుకుందాం. రేపు "ఛలో అసెంబ్లీ " కార్యక్రమం ఉంది. ఛలో అసెంబ్లీ అప్పుడు మనం ఇక్కడ అదే అంశంపైన వాడిగా వేడిగా మాట్లాడుతుంటే బయట ఇంకాస్త టెన్షన్ పెరిగి ఉద్రిక్తత పెరిగిపోతుంది. మనం ప్రసంగించే విధానంలో అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిపోతాయోనని ప్రజలు కూడా భయభ్రాంతులలో ఉంటారు. అందువల్ల నేను వారిని కోరేదేమంటే రాష్ట్రం యొక్క శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. శాంతి భద్రతలు కాపాడే బాధ్యత మా ప్రభుత్వంపైన వుంది. ఆ దృష్ట్యా మీరందరు సహకరించాలని కోరుతున్నాను. తెలంగాణా అంశం గురించి తప్పకుండా చర్చిద్దాం. మీరు ఎంత సుధీర్ఘంగా చర్చిస్తారో చర్చించడానికి అవకాశాలు ఉంటాయి కాబట్టి ఈ ఒక్క అవకాశం మాకిచ్చి ఏ విధంగా అజెండా పెట్టుకున్నారో ఆ విధంగానే చర్చిద్దామని నేను తమరి ద్వారా సవినయంగా కోరుతున్నాను. కాబట్టి, తెలంగాణా అంశంపైన చర్చ రేపు కాకుండా మరొక రోజు తీసుకుందామని కోరుతున్నాను. ఎందుకంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే బాధ్యత మా ప్రభుత్వంపైనే కాకుండా మీ అందరిపైన కూడా ఉందని ప్రతిపక్షాలను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER:- I think we will go according to the Agenda. Next Rajender Garu.

శ్రీ ఈటెల రాజేందర్ః - అధ్యక్షా, తెలంగాణా అంశం గురించి ఇంత సీరియస్ ఇష్యూ బయట ఉందనేది ఇక్కడున్న సభ్యులందరికి తెలుసు. ఇక్కడున్న వివిధ పార్టీలు గాని, సభలో ఉన్న సభ్యులు గాని అవన్నీ గమనంలోకి తీసుకోకుండా మాత్రం లేరనే విషయాన్ని మీరు గుర్తించాలని కోరుతున్నాను. ఎవరమైనా శాంతి ప్రియిల్ కావాలని కోరుతున్నాం. వాళ్లు చేస్తున్న ఆందోళన ఏదైతో వుందో మేం ఆ సమస్య పరిష్కారానికి

ఆలోచిస్తున్నాం తప్ప రెచ్చగొట్టుకుని వైషమ్యాలు పెంచుకోవాలనే ఆలోచన నాకు తెలిసి ఏ పార్టీకి గాని, ఏ ఒక్క సభ్యుడికి గాని లేదని నేను మనవి చేస్తున్నాను. కేసీఆర్ గారి నిరాహార దీక్ష పదకొండవ రోజుకి చేరింది. ఆమరణ నిరాహార దీక్ష జరుగుతున్న ఈ సందర్భంలో గ్రామీణ ప్రాంతాలలో ఎంత ఉద్రిక్తత ఉన్నదో, ఎన్ని ఆత్మహత్యలు జరుగుతున్నాయో చూస్తున్నారు కాబట్టి అది పోవాలంటే సభ ఒక అప్పీల్ చేయడం ద్వారా, సభలో చర్చించడం ద్వారా, సభ ఆ అంశాన్ని గమనంలోకి తీసుకుంటే పరిష్కారం అవుతుంది తప్ప దాన్ని ప్రక్కకు పెట్టి వేరే అంశాన్ని చర్చిస్తే ఈ సభా గౌరవానికి భంగం వాటిల్లే ఆస్కారం వుంది. ఈ సభ యొక్క గౌరవం తగ్గే ఆస్కారం వుంది కాబట్టి స్పీకర్ గారూ మీకు విశేష అధికారాలున్నాయి కనుక మీరు నిర్ణయం తీసుకుని చర్చకు అనుమతించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER:- Now, Chief Minister garu wants to say something.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, నేను మనవి చేసేది ఒక్కటే, మీరు తెలంగాణా అంశం మీద చర్చించి అంతిమంగా అప్పీల్ చేద్దామని అంటున్నారు. నేను ఏమంటున్నానంటే చర్చ కంటే ముందే, మేము రిపీటెడ్‌గా ప్రతి రోజు ప్రభుత్వం తరఫు నుంచి అప్పీల్ చేస్తూనే వున్నాం. ఇవ్వాళ ఉదయం కూడా ఈ విషయమై ప్రభుత్వం తరఫు నుంచి అప్పీల్ చేశాను. మరొక్కసారి కూడా అప్పీల్ చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మేం మనవి చేసేది ఏమిటంటే BAC మీట్ అయిన రోజున మనందరం ఉన్నాం కదా. ఆనాడు కూడా పెద్దలు కె.చంద్రశేఖర్‌రావు గారు నిరాహార దీక్షలో ఉన్నారు. అయినా కూడా ముందు ఏది చర్చించాలి, తర్వాత ఏది చర్చించాలని ప్రియారిటీ పెట్టుకుని నిర్ణయించాం . దాంట్లో కూడా ప్రభుత్వం ఒక నిర్దేశం పెట్టుకుని ఈ రకంగా సెట్ చేయమని చెప్పలేదు. దయచేసి రాజేందర్ గారూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోండి. మీరందరు BAC మీటింగులో ఉన్నారు. ప్రతిపక్షాలు కాని, ప్రభుత్వం కాని కూర్చుని స్పీకర్ గారి సమక్షంలో చర్చ పెట్టుకోవడానికి ఒక పద్ధతిలో మొదటి ఐటమ్ ఇది, రెండవ ఐటమ్ ఇది, మూడవ ఐటమ్ ఇది అని అప్పుడు అనుకున్నాం . అలాంటిది ఆ క్రమం లేకుండా, మిగతా అంశాలు చర్చ లేకుండా నిన్న కాని ఇవ్వాళ కాని మన సమయాన్నంత వృథా చేసుకుని , ఇప్పుడు మీరు తెలంగాణా అంశం మీదనే చర్చించాలని అంటున్నారు.

మేం ఏం చెబుతున్నామంటే మనందరం కలిసి చర్చించడమే కాదు, సభ తరఫుననే కాకుండా సభ వెలుపల ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం వైపు నుంచి ప్రభుత్వం పదే పదే విజ్ఞప్తి చేస్తున్నదేమిటంటే , చంద్రశేఖర్ రావు గారూ, మీరు దయచేసి దీక్ష విరమించండి. మీ ఆరోగ్యం మీ ఒక్కరికి, మీ కుటుంబానికే ముఖ్యం కాదు, ప్రభుత్వానికి కూడా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత వుంది. ఈ బాధ్యతా నిర్వహణ కూడా మమల్ని చేయనివ్వండి. మీరు దయచేసి సహకరించాలని పదే పదే కోరుతున్నాం . కనుక తెలంగాణా అంశం పైన చర్చించి, ఆ చర్చానంతరం తీర్మానం ఎందుకు, చర్చ లేకుండానే మేం దీక్ష విరమించవలసిందిగా అప్పీల్ చేస్తున్నాం. కనుక మీరు దయచేసి ఈ విషయాన్ని గురించి ఆలోచించండి.

కావాలంటే, మనం ఆ రోజున ఏ వరుస క్రమంలో సమస్యను తీసుకుందామనుకున్నామో ఆ వరుస క్రమంలో తీసుకోవచ్చు. అది కూడా వరుస క్రమంలో ఉన్న ఇష్యూలు మీ దగ్గరే ఉన్నాయి, మీరు వాటిని యిక్కడ పెట్టండి. మిగిలిన అంశాల మీద తక్కువగా మాట్లాడిన తర్వాత తెలంగాణా సమస్య మీద మాట్లాడటానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. దయచేసి ఇక్కడ ఆ విషయంలో పట్టుదల అవసరం లేదు,

మీదొక దృక్పథం మాదొక దృక్పథం కాదు. అందరి దృక్పథం కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొనాలి, ప్రజా జీవనం ఎక్కడా స్థంభించకూడదు, వారికి ఇబ్బందులు కలుగకూడదని అందరం అనుకుంటున్నాం . కాని ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నదేంటో మీరే చెప్పండి. ఇలాంటి ఉద్యమాలు వచ్చినప్పుడు పరిస్థితులు ఎవరిచేతుల్లోనూ వుండవు. ఆ పరిస్థితులు మీ చేతుల్లో గాని నా చేతుల్లో గాని, ఇంకొకరి చేతుల్లో గాని లేవు. వాటి వల్ల అందరికీ నష్టం జరుగుతోంది. ఆందోళనను మీరు చెప్పి చేయించారనే ఆరోపణలు చేయడానికి నేను సిద్ధంగా లేను. కాని ప్రభుత్వానికి నష్టం జరుగుతున్నదా లేదా మీరే చెప్పండి?

ఈ ఆందోళన మూలంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్ని బస్సులను తగులబెట్టారు, ఎన్ని బస్సులు డ్యామేజ్ అవుతున్నాయన్న విషయాన్ని మీరు ఒకసారి ఆలోచించండి. ఈ విధంగా జరిగితే అల్టిమేట్‌గా మనం నష్టపోతున్నది ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల ద్వారా ప్రజలకోసం ఏర్పాటు చేసే వసతులే, ఆ విధంగా ప్రజల నుంచి వసూలు చేసే డబ్బునే వారి నుంచే వసూలు చేయాలి తప్ప, మనకు డబ్బు ఇతర దేశాల నుంచి వచ్చేది కాదు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం రావాలి. ఇక్కడ జరిగే చర్చల సరళి ప్రజల మీద ప్రభావం చూపుతుంది. కనుక సభలో మీరందరు ప్రశాంతంగా వుండి ప్రజా సమస్యలు చర్చిస్తున్నారన్న భావన మనం బయటి వారికి కల్గించినప్పుడు ఉద్రిక్తతలు కూడా తగ్గుతాయి, వాతావరణం సవ్యంగా ఉంటుంది. అన్ని పరిస్థితులు చక్కబడాలి, పరిస్థితులు చక్కబర్చే దానికి సకల విధాలా ప్రయత్నం చేస్తున్నాం అనే మాట మరొక్కసారి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజకీయాలలో ప్రజలందరి నమ్మకాన్ని, ఆమోదాన్ని పొంది గొప్ప నాయకునిగా ఎదగాలంటే ఎన్నో దశాబ్దాలు పడుతుంది. అటువంటి ఒక గొప్ప నాయకుడైన రాజశేఖర్ రెడ్డి గారిని మనం పోగొట్టుకున్నాం. నేను పర్సనల్‌గా కేసీఆర్ గార్కి ఫోన్ చేసినప్పుడు కూడా వారు చేస్తున్న నిరాహార దీక్ష గురించి హౌస్‌లో ఉన్న సభ్యులందరి అభిప్రాయం తెలియజేస్తూ వారిని దీక్ష విరమించాలని అప్పీల్ చేశాను. వారు భవిష్యత్తులో ఈ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించాల్సిన అవసరం ఉందని మరోమారు నేను ఛైర్ నుంచి అప్పీల్ చేస్తున్నాను. I think it is enough. Enough is enough. Let us now take up the agenda.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

**Q.Nos. 12(834) and 14(1035) are postponed. All the remaining questions are deemed to have been answered** (అనుబంధము)

**All Papers deemed to have laid on the Table of the House.**

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy in each of the Annual Reports of the Andhra Pradesh Pollution Control Board for the years 2002-2003 to 2007-2008, as required under Section 39 (2) of Water (Prevention and Control of Pollution) Act, 1974, along with reasons for the delay.

## సభా కార్యక్రమము

## తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రవేశపెట్టటం గురించి(కొనసాగింపు)

శ్రీ ఈటెల రాజేందర్ః - స్పీకర్ సార్, ఒక్క నిమిషం ..

మిస్టర్ స్పీకర్ః - చూడండి ఒక గొప్ప నాయకుడైన రాజశేఖర్ రెడ్డి గారిని యాక్సిడెంట్‌లో పోగొట్టుకున్నాం . కేసీఆర్ కూడా ఒక గొప్ప నాయకుడు. కేవలం తెలంగాణా ప్రాంతం అని కాకుండా రాష్ట్రం నుంచి ఈ హౌస్‌లో చాలా సంవత్సరాల నుంచి ఉన్నారు. వారి ప్రాణాలు మనందరికీ చాలా ముఖ్యం. వారు ఈ రాష్ట్రానికి, దేశానికి ఇంకా చాలా సర్వీస్ చేయాలి. నా తరఫు నుంచి వారిని కోరేదేమిటంటే వారు మనందరి మనోభావాలను గుర్తు పెట్టుకుని దీక్ష విరమించాలని కోరుతున్నాను. అంతే కాకుండా సభ్యులందరి తరఫున కూడా కేసీఆర్ గారు నిరాహార దీక్ష విరమించుకోవాల్సిందిగా మరోమారు నేను కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ః - అధ్యక్షా, తమరికి తెలుసు మేము BAC మీటింగు పెట్టిన రోజుననే చాలా స్పష్టంగా చర్చ, చర్చకోసం కాదని చెప్పడం జరిగింది. చర్చ తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును కోరుతూ తీర్మానం కోసమని. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిందంతా విన్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు అనుకున్నవన్నీ ఆచరణలో సాధ్యపడాలంటే తెలంగాణా రాష్ట్రానికి సంబంధించి ఒకటే ఒక్క ఏకవాక్య తీర్మానం తప్ప మరో మార్గం లేదు.

ఉ.11.30

మీరు కూడా ఇప్పుడు ఒక గొప్ప మాట చెప్పారు దానికి ధన్యవాదాలు చెబుతున్నాను. కాని వారి దీక్ష విరమణ దేనితో ముడిపడి వున్నది. ఏక వాక్యం తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అనేటటువంటి దానితోటి వున్నది అనే విషయాన్ని మర్చిపోవద్దు. ముఖ్యమంత్రిగారు చెప్పింది విన్నాను. తమరు చెప్పింది విన్నాను. ఇక్కడ ఎవరు మాట్లాడినా కూడా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును కోరుతూ చర్చ లేకుండానే ఏక వాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రాజేందర్‌గారు ప్లీజ్, ఆల్‌రెడీ బిఏసిలో స్పష్టంగా ముఖ్యమంత్రిగారు తెలియచేశారు. వారికి వున్న ప్రాబ్లమ్స్ అవి అన్ని కూడా తెలియచేశారు. చర్చ కూడా కాదనడంలేదు. రేపు తరువాత పెట్టుకోమని చెబుతున్నారు. అందుకని మనం చర్చకు వెనకకు పోవడంలేదు. ప్రభుత్వం వెనకకు పోవడం లేదు, ప్రతిపక్షాలు పోవడం లేదు. ఉన్న టెన్సు సిట్యూవేషన్ ఈజ్ చేసి శాంతిభద్రతలు కాపాడవలసిన అవసరం ఖచ్చితంగా వుంది కాబట్టి మేము అపీల్ చేస్తున్నాము.

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, మీరు బిఎసిలో కాని ఈ రోజు ఫ్లోర్ లీడర్సు మీటింగ్‌లో గాని చాలా స్పష్టంగాచెప్పారు. ఎందుకంటే తెలంగాణా 10 జిల్లాల్లో గ్రామగ్రామాన ఈ రోజు ఒక ఉద్రిక్త వాతావరణం వుంది. ప్రజలు తీవ్రమైనటువంటి ఆంధోళనతో వున్నారు. ఆవేదనతో వున్నారు. ఆక్రందనతో వున్నారు. శాసన సభలో ఈ సమస్యమీద చర్చ జరగాలని ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు. మనము ఆ సమస్య కాకుండా మరి ఇంకేదన్నా సమస్య చర్చించినా ఈ రోజు ప్రజలలో మరింత అసంతృప్తి పెరగడానికి అవకాశం వుంటుంది. కాబట్టి వాళ్లలో వున్న బాధను, ఆవేదనను తగ్గించాలంటే ఆ సమస్య చర్చించాలి. శాసన సభ అంతా కూడా ప్రశాంతంగా వుంది, ఇక్కడ వున్నటువంటి రాజకీయ పార్టీలు ఈ విషయం ఆలోచిస్తున్నాము, తప్పకుండా ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాము అనే ఒక సానుకూలమైనటువంటి సందేశం ఆ ప్రజలకు చేర్చాల్సిన అవసరం వుందని చెప్పి నేను భావిస్తున్నాను. దాని ద్వారానే కొంత ఉద్రిక్తత తగ్గుతుంది తప్ప మీరు ఏమైన చేసుకోండి మేము వేరే విషయం చర్చిస్తాము అంటే వాళ్లలో మరింత ఆక్రోశం పెరిగే అవకాశం వుంది. మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేది ఒకటే ఈ విషయం మీద మనం ఈ రోజు, రేపు చర్చిద్దాము. దాని ద్వారా కొంత సానుకూలమైన సందేశం ప్రజలకు చేరినట్లైతే ఉద్రిక్తత తగ్గుతుంది అనే భావన కాబట్టి మరి ఏ విషయం చర్చించకుండా తెలంగాణాపైనే చర్చించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం ఉండడానికి ఏమి చేయాలో ఆ చర్యలు తీసుకుంటే తెలుగుదేశం పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. మొదటి నుంచి చాలా స్పష్టంగా మేము చెబుతూనే వున్నాము. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియచేసే హక్కు అందరికి వుంటుంది. అయితే ప్రభుత్వం కొన్ని తప్పుడు కేసులు పెట్టారు దానిని కూడా మేము ఎప్పటికప్పుడు ఖండిస్తున్నాము. పోలీసులు ఉస్మానియా యూనివర్శిటికి వెళ్లి పిల్లలపైన.................

మిస్టర్ స్పీకర్: ఒక్క నిముషం, చంద్రబాబు నాయుడుగారు నా రిక్వెస్టు ఏమంటే

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను ఎక్కువ పోవడంలేదు.

మిస్టర్ స్పీకర్: ఈ చర్చ వచ్చినప్పుడు ఇవి అన్నీ డిస్కస్ చేసుకుందాము.
(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీ రికమెండేషన్ అక్కరలేదండి, మీ లీడర్‌తో మాట్లాడే దానికి నాకు, ప్లీజ్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ప్రశాంత వాతావరణాన్ని కాపాడడం కోసం కొన్ని సూచనలు మాత్రం ఇస్తున్నాను. యూనివర్శిటిలో విద్యార్థులపైన జరిగిన లాఠీ చార్జీని ఖండిస్తున్నాము. ఇప్పటికి కూడా హై హ్యాండెడ్‌గా పోతున్నారు అవి కూడా చేయడం మంచిది కాదని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. మా పార్టీ తరుపున చాలా స్పష్టంగా చెప్పాము, మీరు చర్చ అన్నిటి కంటే ముందు తీసుకున్నా మేము సిద్దంగా వున్నాము. లేకపోతే ప్రభుత్వం తీర్మానం తీసుకొస్తే మేము సహకరించడానికి సిద్దంగా వున్నామని చెప్పి చాలా స్పష్టంగా చెబుతున్నాము. ఈ సందర్భంగా నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న చంద్రశేఖరరావుగారిని కూడా దానిని విత్‌డ్రా చేసుకొమ్మని మా పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాము. అదే మాదిరిగా ప్రయివేటు ఆస్థులను ధ్వంసం

చేస్తావుంటే కాపాడటంలో ప్రభుత్వ విఫలం చెందింది. దాని కోసం మేము ఒకటే మిమ్ములను డిమాండ్ చేస్తున్నాము.

(అంతరాయం)

రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రయివేటు ఆస్థులను ధ్వంసం చేయడం కరక్టు కాదు. అదే సమయంలో

(అంతరాయం)

ఎవరు ఏమి చేస్తున్నారో ప్రజలకు తెలుసు కాబట్టి నేను చెప్పక్కర లేదు, అవి అన్నీ చెప్పాలంటే చాలా వున్నాయి. ఈ హౌస్‌లోనే ఏమి చేసుకుంటున్నారో మీరు గుర్తు పెట్టుకోవాలి. ఏ విధంగా మాట్లాడుతున్నారో మీరు గుర్తు పెట్టుకోవాలి. ఊరికే మా పార్టీ గురించి విమర్శించే నైతిక హక్కు మీ పార్టీకి లేదు. అది మీరు గుర్తు పెట్టుకోండి, తరువాత మాట్లాడుదాము. ప్రయివేటు ఆస్థులకు పూర్తిగా భద్రత కల్పించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆ విషయాలు చర్చకు వచ్చినటప్పుడు మాట్లాడుకుందాము. ఇప్పటికే ఆరోపణలు వున్నాయి, ప్రత్యారోపణలు వున్నాయి. కొన్ని రాజకీయ పార్టీలు కాని రాజకీయ పార్టీలో వుండే నాయకులు కూడా బయట నుంచి అసాంఘిక వ్యక్తులను తీసుకొచ్చి ఇక్కడ అంతా సమస్యలు సృష్టిస్తున్నారు.

MR. SPEAKER : Kindly confine to the subject.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. రాబోయే రోజుల్లో ప్రయివేటు ఆస్థులను కాపాడే బాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు అన్ని చర్యలు తీసుకోవలసిందిగా, ప్రయివేటు ఆస్థులను కాపాడవలసిందిగా నేను కోరుకుంటూ దీనికి పూర్తిగా తెలుగుదేశం పార్టీ ఏ విధంగా సహకరించాలో ఆవిధంగా సహకరిస్తామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్:ప్లీజ్ సిడౌన్, ఇప్పుడు అందరి సూచనలు తీసుకుంటున్నాను, అండీ.

శ్రీ జి. మల్లేష్: అధ్యక్షా, ఇవాళ హైద్రాబాదు నగరంలోని తెలంగాణాలోగాని వున్న పరిస్థితిని చక్కబరచాల్సిన బాధ్యత మన అందరి మీద వున్నది. దానికి ప్రభుత్వం మరి కొంత హుందాగా వుండవలసిన అవసరం వున్నది. నేను మనవిచేసేది ఏమంటే ఇవాళ ఈ సమస్య పరిష్కారం కావాలంటే తక్షణంగా ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయాల్సిన అవసరం వుంది. తమ సమక్షంలోనే ఈ హౌస్‌లో వుండే అన్నీ పార్టీలు మీరు తీర్మానం పెడితే మేము సహకరిస్తామన్నారు. మీరు ఒక మాటతోనే దానిని తేల్చివేయవచ్చు లేదా మీరు ప్రయారిటిలో తెలంగాణా సమస్యను తీసుకొని ఈ చర్చకు ప్రారంభం చేయండి, మిగతా అన్నీ విషయాలు మీద మీకు ఎంత ఆసక్తి వున్నదో మాకు అంతే ఆసక్తి వున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద వారు వారికి హార్ట్ బర్నింగ్ కావచ్చు, ఈ సమస్యను అందరం కలసి పరిష్కారం చేద్దాము. ఇది ఒక కాంగ్రేస్ పార్టీ సమస్య కాదు ఇంకొక రాజకీయ పార్టీ సమస్య కాదు ఇక్కడ వుండేటటువంటి అందరి సమస్య. అందరం కలసి పరిష్కారం చేయాలి. దానికి తీర్మానం లేదా చర్చ ఇమిడీయట్‌గా ప్రారంభం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

ఉ.11.40

డా. కె. రోశయ్య: అధ్యక్షా, మల్లేష్ గారు గాని, ప్రతిపక్ష నాయకులు గాని వారు మాట్లాడుతున్న అన్ని మాటలు కూడా వింటున్నాను. 7వ తారీఖున జరిగిన బీఏసీ మీటింగ్‌లో తమ ఎదుట జరిగిన చర్చలలో ఈ అంశం మొదలు పెట్టాలని వారు గాని, వీరు గాని ఎవరైన అంటే మేము ఏమైన అడ్డుకున్నామా? ప్రయార్టీ మీరు పెట్టండని అన్నాం. ఏ అంశం మొదలో ప్రయార్టీ మీరు పెట్టండని అన్నాం. ఇప్పుడు వేదాంతం మాట్లాడుతున్నారే మల్లేష్ గారు ఇది ఎట్లా అండి? మీరు బీఏసీ మీటింగ్‌లో వుండి మీరు అంగీకరించినటువంటి మాట థర్డ్ ఐటమ్‌గా పెట్టాలని అంటే మేము సరే అని అన్నాం. ఇక్కడికి వచ్చి మీరు ఈ విధంగా మాట్లాడడం న్యాయమేనా? ఇది మీలాంటి జాతీయ పార్టీ నాయకులకు ధర్మం కాదని మనవి చేస్తున్నాను. మీరు అక్కడ చెప్పింది ఇక్కడ చెప్పండి. అంతేగాని అక్కడ మాట్లాడేది వేరు, ఇక్కడ మాట్లాడేది వేరు వద్దు. చంద్రబాబు నాయుడు గారు మీరు అసాంఘిక శక్తులు చోటు చేసుకున్నాయనే మాట అన్నారు. ప్రభుత్వానికి తెలిసినంతవరకు కొన్ని శక్తులు వున్నాయి, వాటి పైన విచారణ చేయిస్తున్నాం. ఎంత గొప్ప శక్తులైనా, ఆ శక్తులు ఎక్కడ నుంచి వచ్చాయి, ఏ వైపు నుంచి వచ్చాయి, ఎవరు తీసుకొని వచ్చారు, అన్ని గమనిస్తున్నాం, తగిన చర్య తీసుకోకుండ మాత్రం వుండము. మరొక మాట చెబుతున్నాను, చంద్రబాబు నాయుడు గారు మీరు చాలా కాలం పరిపాలన చేసిన అనుభవం వుంది. ఇలాంటి ఆందోళనలు వచ్చినప్పుడు పోలీసులకు గాని, ప్రభుత్వానికి గాని ఎవరినైనా కొట్టాలని గాని, లేదు కాల్పులు చేయాలని గాని వుంటుందా? మీ హయాంలో జరిగిన రెండు సంఘటనల గురించి గుర్తు చేస్తాను. మీకు ఆ ఉద్దేశం లేకపోయినా జరిగింది. అంగన్ వాడీ వర్కర్స్ వచ్చారు. ఆ రోజు ఏమి జరిగింది?

(తెలుగు దేశం పార్టీ సభ్యులు ఎ. రేవంత్ రెడ్డి, రావుల చంద్ర శేఖర రెడ్డి గార్లు తమ స్థానాల వద్ద నిల్చొని దాని గురించి చెప్పకండి, మీ సంగతి చెప్పండి అంటూ కామెంట్స్)

MR. SPEAKER: Please resume your seats. Please resume your seats.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, నా మాట ప్రశాంతంగా వింటే, నేను తప్పు మాట్లాడానా, ఒప్పు మాట్లాడానా మీకు అర్థం అవుతుంది. నేను ఏమి అంటున్నానంటే అనాటి సంఘటన మీరు కావాలని చేయించలేదనే మాట అన్నాను. ప్రభుత్వ బాధ్యతగా అనాడు మీరు వ్యవహరించారు. It has taken a different turn. అలాగే ఇక్కడెక్కడైనా సంఘటనలు జరిగినా ఏ రోజుకు ఆ రోజు పోలీసులు కాని, మిగిలిన అధికారులకు గాని సమన్వయం పాటించండి అన్నాము. దీనిలో రహస్యం ఏమి లేదు. నేను ఎన్నోసార్లు చెబుతున్నాను, ఈ గవర్నమెంట్ ఉద్దేశం ప్రశాంతమైన వాతావరణం నెలకొనడానికి కావాల్సినటువంటి చర్యలు తీసుకోవడం తప్ప, వాతావరణానికి భంగం కలిగించడం మా లక్ష్యం కాదు, మా ఉద్దేశం కాదు. సమస్యను అర్థం చేసుకొని, సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయవలసిన రీతిలో, ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్నాము, ఆ ప్రయత్నం కొనసాగిస్తాము. ప్రశాంతమైనటువంటి వాతావరణానికే నేను వారిని కోరింది కూడా, మీరు కూడా ఒక మాట చెప్పారు. I thank you. దీక్ష విరమించి మంచి వాతావరణం కల్పించడానికి సహాయపడమని మీరు కూడా కోరారు. నేను మీకు ధన్యవాదాలు చెబుతున్నాను. అందరి కోరిక అదే. కాబట్టి నేను ఏమి అని అంటున్నానంటే మామూలుగా ఒక తీవ్రతను తగ్గించడం కోసం, ఉద్రిక్తతలు తగ్గించడం కోసం చంద్రశేఖర రావు

గారు కూడా మనందరి కోరిక మన్నించి దీక్ష విరమిస్తే, దాని తర్వాత మనం ఏ రకమైనటువంటి కార్యక్రమం చేయాలి, ఎలాగు చేసుకోవచ్చు అని ఆలోచన చేసుకోవచ్చు అని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: I think we have enough discussion. Let us now go to Short Discussion on Floods & Drought.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీ ఛార్జీ చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీ ఛార్జీ జరుపకుండా వుంటే అక్కడ ప్రశాంతమైన వాతావరణం వుంటుంది.

MR. SPEAKER: Harish Rao Garu, Please sit down. Let us start the Short Discussion.

**(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని జై తెలంగాణ, జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.)**

మిస్టర్ స్పీకర్ః ఇంత సమయం సాఫీగా ఈ హౌస్‌ను నడిపేదానికి ప్రయత్నం చేసినా కూడా కోఆపరేటివ్ చేయకపోతే ఏమి చేయలేమండి. ఈ హౌస్‌ను అందరం కలిసి జరుపుకుంటేనే జరుగుతుంది. ఈ విధంగా మనం జరుపుకోలేము. Government has made an appeal. Leader of Opposition has appealed. I have also made an appeal. నేను కూడా మనవి చేశాను. ఈ రాష్ట్రంలో శాంతి పాటించాల్సినటువంటి బాధ్యత మనందరి పైన వుంది. అదేవిధంగా నిరాహార దీక్ష కూడా విరమించమని కోరడం జరిగింది. We cannot do anything more than this. తెలంగాణ చర్చ కూడా 10వ తేది తర్వాత పెట్టుకుంటామని చెప్పడం జరిగింది. Let us go to Short Discussion. చంద్రశేఖర రెడ్డి గారు షార్ట్ డిస్కషన్ గురించి మాట్లాడండి.

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, విద్యార్థుల అరెస్ట్‌ను ఖండించాలి.

**(టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని విద్యార్థుల అరెస్ట్‌ను ఖండించాలని అంటూ నినాదాలు చేశారు.)**

MR. SPEAKER: It is not proper. It is not proper. నేను ఇన్నిసార్లు కోరినా కూడా కోఆపరేట్ చేయడం లేదు. I think I can't do anything. I am help-less.

The House is adjourned to meet again tomorrow at 09.00 AM.

(The House adjourned at 11.46 AM to meet again at 09.00 AM on Thursday, the 10th November, 2009.)